చలిగాలి.. జాగ్రత్తగా మెలగాలి

● రక్షణ చర్యలు తీసుకోకుంటే ముప్పే


డాక్టర్ వంశీకృష్ణ

సంగెం: ఈ ఏడాది చలి తీవ్రత పెరిగి నవంబర్ నుంచే తన ప్రతాపాన్ని చూపెడుతోంది. చలి తీవ్రత పెరుగుతుండడంతో సాయంత్రం నుంచే ప్రజలు ఇళ్లకు చేరుకుంటున్నారు. రాత్రివేళల్లో ప్రజలు బయటకు వెళ్లేందుకు వణికిపోతున్నారు. ఉదయం 9 గంటల వరకు కూడా చలి తీవ్రత తగ్గకపోవడంతో ప్రజలు బయటకు వచ్చే పరిస్థితి లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లే వారు స్వెటర్లు, శాలువాలు ఇతర రక్షణ దుస్తులు ధరించి వెళ్తున్నారు. చలి తీవ్రత పెరుగుతున్నందున జాగ్రత్త చర్యలు తీసుకోకుంటే వ్యాధుల భారిన పడే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఈనేపథ్యంలో సంగెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వంశీకృష్ణ ప్రజలకు పలు సూచనలు చేస్తున్నారు.

- చలితో చిన్న పిల్లలు, వృద్ధులు ఎక్కువ ఇబ్బంది
- రక్తపోటు, జలుబు, దగ్గు, శ్వాస సంబంధిత ఆస్తమా, సీఓపీడీ, హైపో థైరాయిడ్, ఎనీమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వాళ్లు జాగ్రత్తలు పాటించాలి.
- శరీరంలో ఉండే కొవ్వు చలి నుంచి మనల్ని రక్షిస్తుంది. ఎక్కువ బరువు ఉన్నవారికి ఎక్కువగా చలి వేస్తుంది. దీనికి కారణం చెడు అలవాట్లు, డిహైడ్రేషన్, రక్త ప్రసరణ తగ్గిపోవడం, రక్తంలో ఎర్ర రక్త కణాలు తగ్గడం



చలికాలంలో పాటించాల్సిన జాగ్రత్తలు..

- పిల్లలు, వృద్ధులు సూర్యోదయం కంటే ముందు బయటకు రాకూడదు
- చలి నుంచి రక్షణ పొందేందుకు ప్రజలు స్వెటర్లు, హ్యాండ్ గ్లౌవ్స్, మాస్కులు, సాక్సులు ధరించాలి.
- కూల్ డ్రింక్స్ తాగకూడదు. ● ఆహారం, నీరు గోరువెచ్చగా ఉండేలా చూసుకోవాలి.
- ఉదయం, సాయంత్రం గోరు వెచ్చని నీటిని తాగడం వల్ల చలినుంచి కొంత ఉపశమనం కలుగుతుంది.
- గుండె జబ్బులు, శ్వాస సంబంధిత దీర్ఘకాలిక రోగాలు ఉన్నవారు మార్నింగ్ వాకింగ్, జాగింగ్ మానేసి సాయంకాల సమయంలో 6 గంటల లోపు చేస్తే మంచిది.
- ఏసీలు, కూలర్లు, ఫ్యాన్ల వాడకం తగ్గించాలి.
- చలిమంటలు కాగకూడదు. ● మంచుకురిసే సమయంలో బయట తిరగొద్దు.
- చర్మం, పెదవులు పగుళ్లకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- ఆరోగ్య సమస్యలు వస్తే వైద్యులను సంప్రదించి సలహాలు, సూచనలు, చికిత్స పొందాలి.

దివ్య పడిపూజ.. పుష్పాభిషేకం


నర్సంపేట: కలశ పూజ నిర్వహిస్తున్న అర్చకులు


గీసుకొండ: పూజలో పాల్గొన్న భక్తులు

నర్సంపేట: నర్సంపేట పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు దేవిశ్‌మిశ్రా దివ్య పడిపూజ పుష్పాభిషేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పడిపూజ దాతలు తక్కళ్లపల్లి లక్ష్మీచలపతిరావు, యుగంధర్ శ్రీలత, శ్రీనివాస్‌రావుభవాని, గోపికృష్ణ, రాధాకృష్ణ ఆగ్రో ఇండస్ట్రస్, స్వర్ణకారుల సంఘం నర్సంపేట బెజ్జంకి రవీందర్, పబ్బా శ్రీనివాస్, సృజన, శివరాత్రి శ్రీనివాస్, ఉమారాణి, వనమాల, వెంకటేశ్వర్లు, జ్ఞానేశ్వరి, అంకాల శ్రీధర్, అనురాధలు పూజలో పాల్గొనగా ఆలయ అర్చకులు దివ్య పడి పూజ, పుష్పాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్‌రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, చంద్రశేఖరం, శ్రీరాంతఈశ్వరయ్య, అంజయ్య, వీరలింగం, సదానందం, భూపాల్‌రావు, కోటేశ్వర్‌రావు, కృష్ణమూర్తి, రాము, చెంచారావు, శ్రీనివాస్, వేణుగోపాల్, రామనాథం, వేణు, రాజు, శంకరయ్య పాల్గొన్నారు.

మహా పడిపూజ

గీసుకొండ: గ్రేటర్ వరంగల్ నగరం 16వ డివిజన్ గొర్రెకుంట కట్టమల్లన్న దేవాలయం ప్రాంగణంలో గురువారం గురుస్వామి ఉమామహేశ్వర్ ఆధ్వర్యంలో మహా పడిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి నూతన ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. గురు స్వాములు చందు, చక్రపాణి, గోపి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, బీజేపీ నాయకులు అభినవ్ భాస్కర్, బీఆర్ఎస్ నాయకుడు సుంకరి శివ, తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి



పర్వతగిరి: గ్రామపంచాయతీలోని వార్డుల వారీగా పోలింగ్ బూత్‌లలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే నేడు(శుక్రవారం) తెలియజేయాలని ఎంపీడీఓ శంకర్‌నాయక్ సూచించారు. ఈ మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 33 గ్రామపంచాయతీల్లో 288వార్డులు వారీగా పోలింగ్ కేంద్రాల వివరాలు తెలిపారు. ఏమైన అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో చల్లా వెంకటేశ్వర్లు, నరుకుడు రవీందర్, చింతల శ్రీనివాస్, రవి, మాదాసి యాకుబ్, దయాకర్, పాక శ్రీనివాస్, ఎంపీఓ కార్యాలయ టైపిస్ట్ రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

ఖానాపురం: పంటల సాగులో రైతులు అధికారుల సూచనలు పాటించాలని వ్యవసాయ అధికారి శ్రీనివాస్ సూచించారు. ఈ మేరకు మండలంలోని మంగళవారిపేట, రాగంపేట గ్రామాల్లో మక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కత్తెర పురుగు నివారణ కోసం క్లోరోపైపాస్ 20 శాతం ఈసీ 500 మి.లీ లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 5 శాతం ఎస్‌జీ 80 గ్రా. ఒక ఎకరాకు సరిపడే 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

యోగా గురువుకు సన్మానం



వర్ధన్నపేట: మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన ప్రముఖ యోగా గురువు పోశాల శ్రీనివాస్‌ను గురువారం హనుమకొండలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో సన్మానించారు. గీతా జయంతి సందర్భంగా శ్రీతిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో హనుమకొండ నక్కగుట్టలోని ఎస్ఎంఆర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన భగవద్గీత శ్లోకాల పోటీలను పురస్కరించుకుని హాజరైన కార్యక్రమంలో శ్రీనివాస్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ మానవాళి భగవద్గీతను అనుసరిస్తే మానసిక శారీరక ఆరోగ్యం పొందవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు భగవద్గీత శ్లోకాలను నేర్పించడం ద్వారా ఉన్నతంగా ఎదుగుతారన్నారు. కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం కో ఆర్డినేటర్ రామిరెడ్డి కృష్ణమూర్తి, ఎస్ఎంఆర్ స్కూల్ చైర్మన్ ముక్తీశ్వర్, నాగిళ్ల వేణు, శర్మ, తండ అశోక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్వేతార్కలో సుబ్రహ్మణ్య కల్యాణం



కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రం ఆవరణలో వల్లీ, దేవ సమేత సుబ్రహ్మణ్య స్వామి కల్యాణ వేడుకలను ఆలయ ప్రధాన అర్చకుడు అయిన వోలు సాయికృష్ణ శర్మ గురువారం జరిపించారు. దేవతామూర్తుల కల్యాణ వేడుకలను పురస్కరించుకుని ఉత్సవ విగ్రహాలకు అభిషేకం చేశారు. అనంతరం భక్తులకు అన్నపూర్ణ భవనంలో మహాన్నదానం చేశారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన అవసరం



విద్యారణ్యపురి: ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని ట్రాఫిక్ ఆర్ఎస్సై నవీన్‌కుమార్ కోరారు. హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్‌పై గురువారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేగం కంటే ప్రాణం విలువైనదని గుర్తుంచుకోవాలని సూచించారు. అనేక మంది వాహనాలను అతివేగంగా నడుపుతూ రోడ్డు ప్రమాదాల బారినపడి విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అన్నారు. ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ర్యాష్ డ్రైవింగ్ వలన కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. సదస్సులో కేడీసీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రజనీలత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సురభి వినోదరావు, డాక్టర్ సంధ్యారాణి, ట్రాఫిక్ ఏఎస్సై వేణుగోపాల్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ శశికాంత్ పాల్గొన్నారు.

సోమ రాజన్న త్యాగాలను ఆదర్శంగా తీసుకోవాలి


నర్సంపేట: నివాళులర్పిస్తున్న నాయకులు

నర్సంపేట: ఎంసీపీఐ(యూ) వ్యవస్థాపక నాయకుల్లో ఒకరైన సోమ రాజన్న త్యాగాలు, పోరాటాలను ఆదర్శంగా తీసుకుని ప్రజా ఉద్యమాలను నిర్మించడమే అతడికి అర్పించే నిజమైన నివాళులని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఈ మేరకు నర్సంపేట పట్టణంలోని ఓంకార్ భవన్‌లో గురువారం కొత్తకొండ రాజమౌళి అధ్యక్షతన సోమ రాజన్న పదవ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ వరంగల్ జిల్లా నర్సంపేట ప్రాంతంలో మద్దికాయల ఓంకార్‌తో కలిసి రాజన్న రైతు, కూలీలను ఏకం చేసి భూస్వామయ్య, జమిందారీ వ్యవస్థపై ప్రజా తిరుగుబాటుకు నాయకత్వం వహించారన్నారు. సుమారు లక్ష ఎకరాల భూస్వాముల భూములు, పంచరాయి, పోరంబోకు, ప్రభుత్వ మిగులు భూములు ప్రజల పరం చేశారని తెలిపారు. దీంతో కక్ష కట్టిన భూస్వామ్య నరహంతక గుండాలు రాజన్నపై ఐదుసార్లు హత్యా ప్రయత్నం చేశారన్నారు. రానున్న రోజుల్లో రాజన్న దారిలోనే ప్రజా ఉద్యమాలు ఉధృతంగా నిర్మాణాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, సీనియర్ నాయకులు నాగెల్లి కొమురయ్య, జిల్లా నాయకులు సింగతి మల్లికార్జున్, కేశెట్టి సదానందం, కలకోట్ల యాదగిరి, కొప్పుల సమ్మక్క, కేశెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండ: తెలంగాణ సాయిధ పోరాటంతోపాటు స్వాతంత్ర్య పోరాటంలోనూ పాల్గొన్న కమ్యూనిస్టు నేత సోమ రాజన్న జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆదివాసీ తోటి తెగ సేవా సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షుడు సోమ సాంబయ్య పిలుపునిచ్చారు. గురువారం గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ జాన్‌పాక వద్ద గల తోటి తెగ జిల్లా కార్యాలయంలో రాజన్న వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏసీపీఐ(యూ) ఆవిర్భావంలోనూ మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్‌కు సహచరుడిగా ఉంటూ కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు నడిపారన్నారు. సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గుర్రం రఘు, కమిటీ సభ్యులు సోమ భాస్కర్, గేడెం కృష్ణ, కార్తీక్, గుర్రం రమేష్ పాల్గొన్నారు. గంగదేవిపల్లికి చెందిన ఎసీపీఐ(యు) నాయకుడు గోనె చేరాలు వర్ధంతి గురువారం జరిగింది. చేరాలు స్థూపం వద్ద నాయకులు, పలువురు గ్రామస్తులు ఘనంగా నివాళులర్పించారు. నాయకులు గోనె కుమారస్వామి, మంద రవి, కనకం సంధ్య, గూడ సురేశ్, సోమిరెడ్డి రవి, కూసం రాజయ్య, సూరయ్య, గోనె సుందరయ్య, లింగమూర్తి నివాళులర్పించినవారిలో ఉన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి


వర్ధన్నపేట: బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు


చెన్నారావుపేట: క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న ఎంపీడీఓ


సంగెం: సర్టిఫికెట్లు అందజేస్తున్న ఓంప్రకాశ్


నెక్కొండ: సర్టిఫికెట్స్ అందజేస్తున్న హరీశ్‌రెడ్డి

జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సీఎం కప్ క్రీడాపోటీలు పలుచోట్ల గురువారం ముగిశాయి. ముగింపు కార్యకమాలకు ఆయా ప్రాంతాల్లోని అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ.. యువత క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు, శారీరక దృఢత్వానికి ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో పొందిన సర్టిఫికెట్లు ఉద్యోగాలు పొందే సమయంలో ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.

– వర్ధన్నపేట/ పర్వతగిరి/చెన్నారావుపేట/దుగ్గొండి/నెక్కొండ/రాయపర్తి/ సంగెం


దుగ్గొండి: కబడ్డీ విజేత మందపల్లి జట్టుకు బహుమతి అందిస్తున్న ఎంపీడీఓ



రాయపర్తిలో..

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

● ఎస్‌బీఐ మేనేజర్ మోహన్‌లాల్


ఈశ్వర్‌ను సన్మానిస్తున్న బ్యాంకు మేనేజర్

చెన్నారావుపేట: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎస్‌బీఐ మేనేజర్ మోహన్‌లాల్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఎస్‌బీఐలో గురువారం అభినందన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఆశాజ్యోతి మండల సమైక్య ప్రాజెక్ట్ నిర్దేశించిన పనులకు సంబంధించి అంశాల్లో ముందంజలో ఉండటం సంతోషకరమన్నారు. ఐకేపీ సిబ్బంది పనితీరుతో 100 శాతం రికవరీ ఉందని అన్నారు. దీనికి ఏపీఎం ఈశ్వర్ జిల్లా స్థాయిలో రన్నింగ్ ట్రోఫీని స్వీకరించడం అభినందనీయమన్నారు. ఏపీఎం ఈశ్వర్ మాట్లాడుతూ.. ఎస్‌బీఐ టీం నిబద్ధత, సర్వీసు ప్రజలకు, సిబ్బందికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం ఏపీఎం ఈశ్వర్‌ను బ్యాంకు మేనేజర్, సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు హైమ, మమత, సీసీలు కట్టయ్య, మాణిక్యం, మంజుల, సుజాత, శ్రీలత, వీఓఏలు సుధ, ఆమని, మంజుల, పర్వీన్, కుమారస్వామి, శ్యాము, శరత్ బాబు, రమేష్, రాజు, బాబు, తదితరులు ఉన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి


వెంకటయ్య(ఫైల్)

వర్ధన్నపేట: పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. వర్ధన్నపేట ఎస్సై రాజు కథనం ప్రకారం.. మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన జెట్టబోయిన వెంకటయ్య(55) భార్య, ఇద్దరు కుమారులు, కూతురుతో కలిసి జీవనం కొనసాగిస్తున్నాడు. వెంకటయ్య తాపీ మేస్త్రీగా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కూతురు పెళ్లి చేసి, ఇద్దరు కుమారులతో కలిసి ఉంటూ మేస్త్రీ పనులు చేసుకుంటున్నాడు. ఈక్రమంలో సంవత్సరం కాలంగా తాగుడుకు బానిసయ్యాడు. దీంతో వెంకటయ్య భార్యతో గొడవ పడుతుండేవాడు. ఈ నెల 9న ఉదయం మద్యం సేవించి ఇంటికి రావడంతో భార్య.. వెంకటయ్యను నిలదీసింది. దీంతో మనస్తాపానికి గురైన వెంకటయ్య ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగాడు. వర్ధన్నపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం కుటుంబ సభ్యులు వెంకటయ్యను వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఎంజీంలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం వెంకటయ్య మృతి చెందాడు. అతని కుమారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

మహిళకు గాయాలు

వర్ధన్నపేట పట్టణంలో గురువారం రోడ్డు దాటుతున్న మహిళను డీసీఎం వ్యాన్ ఢీ కొట్టడంతో గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి.. అంబేడ్కర్ సెంటర్ వద్ద వర్ధన్నపేట పట్టణానికి చెందిన కొండేటి లక్ష్మి రోడ్డు దాటుతున్న క్రమంలో వరంగల్ నుంచి సూర్యాపేట వైపు వెళ్తు న్న డీసీఎం వ్యాన్ అతి వేగంగా వచ్చి లక్ష్మిని ఢీ కొట్టింది. దీంతో ఆమె తల, చేతికి గాయాలయ్యాయి. వెంటనే లక్ష్మిని వర్ధన్నపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పగా చికిత్స పొందుతుంది. ప్రాణాపాయం లేదని వైద్యులు తెలపడంతో ఊపిరి పీల్చుకున్నారు.

కొలన్‌పల్లికి చెందిన వృద్ధుడు..


కొంరయ్య(ఫైల్)

రాయపర్తి: మద్యం మత్తులో పురుగులమందు తాగి న ఓ వృద్ధుడు చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఎస్సై శ్రవణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొలన్‌పల్లి గ్రామానికి చెందిన చెందిన పులిశేరు కొంరయ్య(80) తాగుడుకు బానిసయ్యాడు. ఈక్రమంలో మద్యం మత్తులో పురుగుల మందుతాగి విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలపడంతో చికిత్సనిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్సపొందుతూ గురువారం మృతిచెందాడు. మృతుడి భార్య పులిశేరు లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రిలే నిరాహారదీక్షలను జయప్రదం చేయాలి

శాయంపేట : మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టనున్న రిలే నిరాహారదీక్షను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మాల్యాల అమరేందర్ పిలుపునిచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, అణగారిన వర్గాల ప్రజలకు మౌలిక వసతులైన విద్య, వైద్యం, ఉపాధి, ఇళ్లు, భూమి, ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. హక్కులను కల్పించాలనే డిమాండ్‌లో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు.

సీసీఐ కొనుగోళ్ల నిలిపివేత

నెక్కొండ: మండల కేంద్రంలోని భవాని కాటన్ ఇండస్ట్రీస్‌లో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోళ్లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి కష్ణమీనన్ గురువారం ప్రకటనలో తెలిపారు. జిన్నింగ్ మిల్లులో పత్తి సరుకులు అధికంగా ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ మేరకు నేడు (శుక్రవారం), సెలవు దినాల (శని, ఆది వారాలు)లో పత్తి కొనుగోళ్లు జరగవని పేర్కొనారు. రైతులు సహకరించాలని, తిరిగి ఈ నెల 16 (సోమవారం) యథావిధిగా సీసీఐ కొనుగోళ్లు జరుగుతాయని తెలిపారు. రైతులు పత్తిని విక్రయించేందుకు తీసుకురావాలని పేర్కొన్నారు.

అనారోగ్యంతో జవాన్ మృతి


రమేశ్ (ఫైల్)

ఖానాపురం: అనారోగ్యంతో ఆర్మీ జవాన్ మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ..వేపచెట్టుతండా పరిధిలోని కోమటిపల్లితండాకు చెందిన ఆర్మీ జవాన్ గుగులోత్ రమేశ్ (38)కు 13 సంవత్సరాల క్రితం ఆర్మీ ఉద్యోగం వచ్చింది. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో విధులు నిర్వర్తిస్తున్నాడు. గురువారం ఉదయం కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడాడు. ఈ క్రమంలో సాయంత్రం అనారోగ్యంతో రమేశ్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. మృతుడికి భార్య లలిత, కుమార్తె వైష్ణవి ఉన్నారు. రమేశ్ మృతితో తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

మహిళలు చట్టాలపై అవగాహన కలిగిఉండాలి


మాట్లాడుతున్న ఇందిర

గీసుకొండ: ప్రస్తుత సమాజంలో మహిళలు తమపై వివక్ష కొనసాగుతున్న క్రమంలో రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ ఇందిర అన్నారు. గురువారం నందనాయక్‌తండాలో స్వయం సహాయక సంఘాల ప్రతినిధులకు లింగ ఆధారిత హింస నివారణ, మహిళా రక్షణ చట్టాలపై ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. హింసకు గురయ్యే మహిళలు రక్షణ కోసం 181 వన్‌స్టాఫ్ సెంటర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. మహిళా సహాయత కమిటీల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. ఆర్గనైజేషన్ ఫీల్డ్ ఆఫీసర్ అక్తర్, వీఓఏ రవీందర్, కార్యదర్శి సుభద్ర, విజయ, రాధ పాల్గొన్నారు.

‘జీరో వన్ జీరో’ పద్దు ద్వారా జీతాలు చెల్లించాలి


నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు


సంగెం: గవిచర్ల మోడల్ స్కూల్ ఎదుట ..

చెన్నారావుపేట: జీరో వన్ జీరో పద్దు ద్వారానే మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు వేతనాలు ఇవ్వాలని పీఎంటీఏటీఎస్, టీఎంఎస్‌టీఏ బాధ్యులు సురేష్, మహేందర్ అన్నారు. ఈ మేరకు మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్ ఆవరణలో గురువారం జీరో వన్ జీరో పద్దు ద్వారా ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని, నోషనల్ ఇంక్రిమెంట్, ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులను ప్రొవైడ్ చెయ్యాలని నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్త్‌కార్డులు లేకపోవడం, కారుణ్య నియామకాలు లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు సమస్యలతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి మోడల్‌స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. నల్లతీగల యాకయ్య, యాకూబ్, సూరిబాబు, సుధాకర్, తదితరులు ఉన్నారు.

సంగెం: మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి డిమాండ్ చేశారు. గురువారం నల్లబ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో సంగెం మండలం గవిచర్ల మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలి


సమావేశంలో పాల్గొన్న నాయకులు

నర్సంపేట: రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణన త్వరగా పూర్తి చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని బీసీ పవర్ కార్యాలయంలో గురువారం బీసీ పవర్ కార్మిక విభాగం పట్టణ అధ్యక్షుడు గడ్డం వినయ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజుయాదవ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బీసీల హక్కుల నెరవేర్చడంలో భాగస్వాములు కావాలన్నారు. బీసీ సంఘం బలోపేతంలో పూలే వారసుల రాజ్య స్థాపన కోసం బీసీలు ఏకం కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పవర్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సంగినేని లకన్‌కుమార్, పట్టణ కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శి భూస రాజ్‌కుమార్, రాధారపు రాజా, బీసీ పవర్ పట్టణ యువజన నాయకులు పానగంటి రాజు, రజాక్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.